www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి  భద్రాద్రి
ఆదివారం | 12 | ఏప్రిల్ | 2026  పేజీలు : 8

## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు పూలే

**వెనకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం శ్రీశ్రీ సర్కిల్ వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి..

8లో..





# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

**సమ్మె విచ్చిన్నానికి కుట్రలు**

**భారీ ఎత్తున పోలీసు బలగాల మోహరింపు**

**కొత్తగూడెం, పాల్వంచ పోలీసులచే అక్రమ అరెస్టులు**

**ప్రజాపక్షం/పాల్వంచ:** దమ్మపేట సెంటర్, అంబేద్కర్ సెంటర్, సి కాలనీ గేటు, బొల్లోరు గూడెం, కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్ తదితర ప్రాంతాలలో పోలీసులు తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించారు. పాల్వంచ పట్టణాన్ని తమ అదుపులోకి తీసుకొన్నారు. అనుమానం వచ్చిన వారిని స్టేషన్‌కు తరలించారు. సమ్మెకు దిగిన ఆర్టిజన్ కార్మికులకు నైతిక బలాన్ని ఇచ్చి తమ సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పాల్వంచకు చేరుకొన్న కార్మికులను ఎక్కడికక్కడెనే అడ్డుకొన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసి బలవంతంగా పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 4వ, తేదీన కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన అనంతరం ఏడవ తేదీన వరంగల్ పట్టణంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం పట్టించుకోక పోవటంతో 8వ, తేదీ నుండి కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్ ..

2లో..

# యుద్ధంతో జీవిత ప్రమాణాలు చిన్నాభిన్నం

- అలుముకుంటున్న అశాంతి వాతావరణం
- ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకునేందుకే ట్రంప్ ఎత్తుగడలు
- ప్రధాని మోడి తీరు సరైంది కాదు
- శాంతిని నెలకొల్పేందుకు యువత మందుకు రావాలి
- ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రభాకర్ రావు





2 లో

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** పశ్చిమాసియా దేశాల యుద్ధ వాతావరణం కారణంగా మానవ జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయని ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే ప్రభాకర్ రావు అందోళన వ్యక్తం చేశారు. శనివారం పాల్వంచలోని సాయితేజ ఫంక్షన్ హాల్లో ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో ఆపరేషన్ ఫ్రెడ్షిప్ (ఇస్కఫ్) (భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం) జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్యాతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యుద్ధాలు అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఆర్థిక..

# రాజకీయాలకు తావులేదు...

- మున్సిపాలిటీకి రూ.58.95కోట్లు
- రూరల్‌కు రూ.64.92కోట్ల నిధులు
- 30వ వార్డు, మంగళగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి





2 లో

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఎన్నికల వరకే రాజకీయాలని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పమావధిగా పనిచేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మంరూరల్ మండలంలో ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 30వ వార్డులో రూ.4కోట్ల50లక్షలతో ఆటోనగర్ టూ మద్దులపల్లిమార్కెట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 227మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.70.42లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.

## శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థులు పరిశోధనా ధృక్పథం పెంపొందించుకోవాలి
- జిల్లా సైన్స్ మ్యూజియంను ప్రారంభించిన మంత్రి తుమ్మల






2 లో

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇటువంటి సైన్స్ మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం, సైన్స్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.

# నిర్భంధాలతో ఉద్యమాలను ఆపలేరు







(మొదటిపేజీ తరువాయి)

సమీపంలో శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. కేటిపిఎస్‌లోని 2300 మంది ఆర్టిజన్‌లకు గాను సుమారు 1800 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. యాజమాన్‌యం విధుల్లో చేరాలని చరవాణిల ద్వారా ఆర్టిజన్‌లకు సమాచారం అందించారు. సమ్మెలో ఉన్నామని ప్రభుత్వం నుండి ఎలాంటి హామీ రాలేదని దీనితో విధుల్లోకి చేరేది లేదని సమ్మె కొనసాగించారు.అనంతరం విధుల్లోంచి తొలగిస్తున్నట్లు యాజమాన్యం నోటీసులను జారీ చేసింది. హఠాత్పరిణామానికి ఖంగుతిన్న కార్మిక లోకం ఆగ్రహించినది. పట్టు విడవకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు. సమ్మెకు తమ సంఘీభావాన్ని తెలిపేందుకు వస్తున్న వివిధ జిల్లాలకు చెందిన ఆర్టిజన్ కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. అక్రమంగా అరెస్ట్ చేశారు. సిద్దపేటకు చెందిన వారిని లక్ష్మీదేవిపల్లి, వరంగల్, సూర్యాపేట, హైదరాబాద్‌కు చెందిన కార్మికులను పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించారు. మరి కొందరిని తల్లాడ, జూలూరుపాడు, కొత్తగూడెం స్టేషన్‌లలో పలువురిని నిర్భంధించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాల్వంచ పోలీస్ స్టేషన్ ముందున్న చిన్నపాటి రేకుల షెడ్డులో 100 పైగా కార్మికులను ఉంచటం వలన ఎండ వేడికి తట్టుకోలేక విలవిలలాడారు. మంచినీటికి ఆకలికి అలమటించారు.

అక్రమ అరెస్టలతో ఉద్యమాలను ఆపలేరు : తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న తోటి కార్మికులకు మద్దతునివ్వటానికి వివిధ జిల్లాల నుండి పాల్వంచకు వచ్చిన కార్మికులను నిర్భంధించి స్టేషన్‌కు తరలించటం దారుణమని, అక్రమ అరెస్టలతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు.పోటాల పురిటి గడ్డ పాల్వంచ అన్నారు. ఇక్కడి కార్మికులకు పోరాటాలు, ఆందోళనలు కొత్తకాదని తెలిపారు. ఈ గడ్డపై నుండి సాగించిన ఏ ఉద్యమమైనా విజయం సాధించినదని గుర్తు చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఆర్టిజన్‌లను విధుల్లోంచి డిస్మిస్ చేస్తున్నట్లు నోటీసులు పంపించడం యాజమాన్యం కవ్వింపు చర్యలకు పాల్పడటమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమాన్ని గాలి కొదిలేసిన గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపిన చరిత్ర కార్మికులదన్నారు. అలాగే ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే స్పంధించి ఆర్టిజన్ కార్మికులను చర్చలకు ఆహ్వానించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, అరెస్ట్ చేసి నిర్భంధించిన కార్మికులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# యుద్ధంతో జీవన ప్రమాణాలు చిన్నాభిన్నం

(మొదటిపేజీ తరువాయి):

అస్థిరత వల్ల సాధారణ ప్రజల జీవన స్థితిగతులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దీని కారణంగా అశాంతి వాతావరణ పరిస్థితులు అలుముకుంటున్నాయని, ఇంధన ధరలు పెరిగాయని, నిత్యవసరాల కొరత, ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పడుతున్నాయని చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ప్రపంచ వాణిజ్య మార్గాలు, ప్రధానంగా ఇంధన సరఫరా మార్గాలు దెబ్బతిన్నాయని, దీని ప్రభావం భారత దేశంపై స్పష్టంగా పడుతోందన్నారు. ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకునేందుకు అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ఎత్తుగడలు వేస్తున్నారని, అమెరికా స్వార్థ పూరిత వైఖరి ప్రపంచ శాంతికి ముప్పుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుజుల అధ్యక్షులు, ఆయన సతీమణిని ట్రంప్ బందించడం ఎంతవరకు సరైందని అన్నారు. టెహ్రాన్‌లో ఇజ్రాయేల్, అమెరికా సంయుక్తగా వైమానిక దాడిచేసి ఖామేనిని హతమార్చారని, అనేక మంది చిన్నారులు కూడా బలై పోయారని చెప్పారు. దేశ ప్రధాని మోడి యుద్ధంపై నోరు మెదపకపోవడం సరైంది కాదని, ఆయన తీరు ప్రజల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోందన్నారు. దేశప్రధానిగా మోడి శాంతి ధౌత్యానికి ప్రధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం సరైన ప్రకటనలు చేసి శాంతి చర్చలకు కృషి చేస్తూ దేశ ప్రజలకు కూడా భరోసా కల్పించాలని తెలిపారు. కానీ భారత తొలి ప్రధాని నెహ్రూ ప్రపంచ శాంతికి పాటుపడ్డారని, అంతర్జాతీయ శాంతికి కృషి చేశారని చెప్పారు. యుద్ధం కారణంగా దేశంలో అలుముకుంటున్న పరిస్థితులు, దేశ ప్రయోజనాలు, ప్రజల జీవన ప్రమాణాలు పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రపంచశాంతి, మానవతా విలువల పరిరక్షణ కోసం అన్ని దేశాలు యుద్ధ రాజకీయాలకు స్వస్తి చెప్పి సంభాషణల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఇస్కాఫ్ కోరుతుందని తెలిపారు. శాంతియుత వాతవరణ పరిరక్షణకు భిన్న సంస్కృతుల సమ్మేళమైన భారత దేశంలోని ప్రజలను శాంతియుత స్థితిగతుల వైపుకు నడిపించేందుకు ఇస్కాఫ్ పనిచేస్తుందని, దీనిని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ శాంతిచర్చల ద్వారా ఏ సమస్య అయినా పరిష్కారమవుతుందని, దేశ ప్రధాని ఆయా దేశాల మధ్య శాంతి చర్చలు జరిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గుర్రం వెంకటేశ్వర్లు, గౌతమి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా. సూర్యదేవర రామ్మోహన్ రావు, తాండ్ర రమణా రావు, కేఎల్ఆర్ అధినేత నాగమణి, కాలువ దేవదాసు, వేము కొండలరావుతో పాటు కార్పొరేటర్లు,వైద్యులు,లాయర్లు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైని అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ విద్యార్థుల్లో, ప్రజల్లో శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి సైన్స్ మ్యూజియం ఒక వేదికగా నిలవాలన్నారు. ఈ మ్యూజియం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా ధృక్పథం మరింత పెంపొందించాలని మంత్రి సూచించారు. ప్రాయోగిక నమూనాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా అర్థమయ్యేవిధంగా రిసోర్స్ పర్సన్స్ టీచర్లు విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ సైన్స్ మ్యూజియం ఖమ్మం జిల్లా విద్యాభివృద్ధిలో ఒక మైలు రాయిగా నిలవనుందన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి వివిధ అంశాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిరంతర పర్యవేక్షణ సలహాలు, సూచనలతో మ్యూజియం ఏర్పాటు సాధ్యమైందని డిఈవో చైతన్యజైని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, కార్పొరేటర్ పసుమర్తి



రాంమోహన్‌రావు, హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత రవిమారుత్, విద్యాశాఖాధికారులు శ్రీనివాసరావు, శ్రీధర్‌బాబు, సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, రూబి పంకజం, ప్రవీణ్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఎంఈవోలు శైలజ లక్ష్మి , రాములు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బయాలజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామారావు, ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు ఆదిత్యకుమార్, హనుమ, ఆదిశేషు, నవీన్ కుమార్, మనోరమ, జుబేదా, సూర్యకుమారి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

# రాజకీయాలకు తావులేదు...

(మొదటిపేజీ తరువాయి)

అలాగే మంగళగూడెంలో రూ.2.50కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడారు...మున్సిపాలిటీలోని 32 వార్డులలో సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు రూ.58.95కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఖమ్మంరూరల్ మండల అభివృద్ధిఖి రూ.64.92కోట్లు నిధులు వెచ్చించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రజాపాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి రూ.3వేల500వందల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటించారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదోడికి అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కౌన్సిలర్లు దండి రంగారావు, దండి శ్రీజా, తమ్మినేని మంగతాయి, వెంకట్‌రెడ్డి, వెంపటి ఉమా, దివ్య, ప్రసాద్, బుర్ర మహేష్, కడవ నవీన్, భాస్కర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మంరూరల్ మండల కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, అప్పారావు, పల్లెర్ల పాండయ్య, చింతమళ్ల రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అంగనవాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ
- ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన పోషణ్ పక్వాడా కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని అంగనవాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల అంగనవాడి టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 1840 అంగనవాడి కేంద్రాలు ఉండగా అందులో 501 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న 501 అంగనవాడి కేంద్రాలను శాశ్వత ప్రాతిపదికన త్వరలోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్ల జీతభత్యాల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రభుత్వం ఒక కొత్త జీవో తెచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేవిధంగా కృషి చేసిందని,



ఆ ఘనత రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు దక్కుతుందని తెలిపారు. జిల్లాలో పోషణ మాసం నిర్వహణ, పోషణ పక్వాడ నిర్వహణ, తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమే కాకుండా ఆ యొక్క వివరాలు మరియు ఆ ఫోటోలు ప్రభుత్వానికి అందజేయడంలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉండడం గర్వించదగ్గ విషయమని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి టీచర్లు ,హెల్పర్లు కేంద్రానికి వచ్చే లబ్ధిదారులకు పారదర్శకతతో కూడిన సేవలందిస్తున్నారని కొనియాడారు. అంగనవాడి టీచర్ల స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండు కోట్ల మూడు లక్షల 50 వేల రూపాయల విలువైన అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులకు నాణ్యత మరియు పారదర్శకత తో కూడిన సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎడిషన్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రామసాయం నరేష్ రెడ్డి, సిడిపివోలు, ఏసిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు : పొంగులేటి





ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీ పడట్లేదని సంక్షేమ ఫలాలు అమలుతోపాటు అభివృద్ధిలో రాజీలేదని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అంగన్వాడి టీచర్లకు కొత్త సెల్ ఫోన్లు పంపిణీలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులు సెల్ ఫోన్లు పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రంలో గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అందేనని అన్నారు. పదేళ్ల గత ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు కట్టించిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఏదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డీపీఓ రాంబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, మాజీ బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సామాజిక విప్లవకారుడు, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు సింగరేణిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, సింగరేణి బిసి అండ్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కార్మికులు హాజరై నివాళులర్పించారు. జీఎం కార్యాలయం లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం, ముఖ్యంగా అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం పూలే చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం బొల్లం శ్రీనివాస్, బి.సి. లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, వివిధ బి.సి. అసోసియేషన్ సభ్యులు, యూనియన్ డెలిగేట్లు .జేవిఆర్ ఓసి2 గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కిష్టారం ఓసి2 గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. జేవిఆర్ సిహెచ్ పి వద్ద హెచ్.ఓ.డి (హెచ్ ఓ డి) కె. సోమశేఖర రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడ్డాయి. జేవిఆర్ డిస్పెన్సరీ లో డిప్యూటీ సి.ఎం.ఓ డాక్టర్ నరసింహారావు అధ్యక్షతన పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయదాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. శనివారం తెల్లవారు ఝామున సివిల్ సప్లై అధికారులు, పోలీసులు కలిసి నిర్వహించిన దాడుల్లో ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోటమైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనంలోనికి ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీతో పాటు బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. మండలంలో 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనంచేసుకున్నారు. ఆ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం చాలా తప్పని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని చెప్పారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి సీహెచ్‌సీలో పదేళ్ల తర్వాత సిజేరియన్ ప్రసవం

**అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవతో మెరుగైన వసతులు -తల్లి, బిడ్డ క్షేమం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో ఒక కీలక మైలురాయి నమోదైంది. గత పదేళ్లుగా నిలిచిపోయిన సిజేరియన్ ప్రసవాలు (సిసెక్షన్) శనివారం తిరిగి ప్రారంభమయ్యాయి. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ప్రత్యేక చొరవ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో ఆధునిక వసతులు కల్పించడంతో ఈ శస్త్రచికిత్స సాధ్యమైంది. అధికారుల పర్యవేక్షణ నిధుల మంజూరు గత కొంతకాలంగా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక గర్భిణులు సిజేరియన్ల కోసం జిల్లా కేంద్రానికి పరుగులు తీయాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని గమనించిన అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఆపరేషన్ థియేటర్‌ను ఆధునీకరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. స్వయంగా పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి, పనుల నాణ్యతతో జరిగేలా పర్యవేక్షించి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. విజయవంతంగా ఆపరేషన్ దానావాయిగూడెం గ్రామానికి చెందిన చందన అనే గర్భిణి ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరారు. ఆమెకు ఉమ్మనీరు తగ్గడం (ఒలిగో హైడ్రామ్నియోస్) మరియు బిడ్డ మెడకు నాడి చుట్టుకోవడంతో సాధారణ ప్రసవం కష్టతరమైంది. ఈ క్రమంలో డాక్టర్ మంగళ, డాక్టర్ కె. రాజేష్‌ల బృందం అప్రమత్తమై తక్షణమే సిజేరియన్ నిర్వహించారు. స్పైనల్ అనస్థీషియా ఇచ్చి ఎలక్టివ్ ఎల్ఎస్‌సీఎస్ (LSCS) తో పాటు టీటీ ఆపరేషన్ కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యాధికారిణి డాక్టర్ మంగళ తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆసుపత్రిలో సిజేరియన్లు ప్రారంభం కావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ శస్త్రచికిత్సలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు కవిత, ప్రశాంతిలు కీలక పాత్ర పోషించారు. ఇకపై స్థానిక ప్రజలకు మెరుగైన ప్రసవ సేవలు అందుబాటులో ఉంటాయని, సిజేరియన్ల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు.

# నూతన టెండర్ విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్నే కొనసాగించాలి



**ప్రజాపక్షం/మణుగూరు :** సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నూతన టెండర్ విధానాన్ని రద్దుచేసి, పాత టెండర్ విధానాన్నే కొనసాగించాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శనివారం ఈ విషయం గురించి ఎస్ ఓ టు జి ఎంకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 1200 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తూ, సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరంతా సింగరేణి భూ నిర్వాసితులు, ఓసి ప్రభావిత గ్రామాలలోని నిరుద్యోగ యువకులు, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికుల వారసులే అన్నారు. నూతన టెండర్ విధానం రద్దు కోసం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. సంజీవరెడ్డి, సతీష్, సుధాకర్, జంపయ్య పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కామేపల్లి:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురంలో కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ జెడ్‌పిటిసి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన సేవలు అపారమని తెలిపారు. సావిత్రి బాయి పూలేతో కలిసి స్త్రీ విద్యకు పునాది వేసి, సత్యశోధక సమాజ్ ద్వారా సమానత్వం కోసం పోరాడారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ ధరావత్ లాలు నాయక్, శీలం పుల్లయ్య, షేక్ అక్బర్, మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

**పురుగుల మందు తాగి మృతి - కేసు నమోదు**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన నూనె వినయ్ కుమార్(25) కుటుంబ కలహాల కారణంగా మన స్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వినయ్ కుమార్ రాత్రి సమయంలో పురుగుల మందు తాగి బూర్గంపాడు మండలం రామాపురం క్రాస్ రోడ్ వద్ద అపస్మారక స్థితిలో పడిపోయాడు. అనంతరం ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై మృతుడి తల్లి నూనె వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నాగబిక్షం ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# వృద్ధురాలిని మోసం చేసిన నిందితుడు అరెస్ట్

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వృద్ధురాలిని ఉచితంగా బియ్యం, గోధుమపిండి ఇస్తామని నమ్మబలికి బండిపై ఎక్కించుకొని దోపిడీకి పాల్పడిన ఘటనలో ఒక నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరొక నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈవిషయంపై బూర్గంపాడు ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 14ఫిబ్రవరి 2026 సాయంత్రం ఇద్దరు వ్యక్తులు బూర్గంపాడు వద్ద బండి మీద వచ్చి, కుక్కునూరు మండలం వేలేరు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలికి ఉచితంగా బియ్యం, గోధుమపిండిని ఇస్తామని చెప్పి మోసం చేసి బండిపై ఎక్కించుకున్నారని, అనంతరం జింకలగూడెం దాటిన తర్వాత ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెను బెదిరించి, మెడలో ఉన్న బంగారం, వెండి పట్టీలు, రూ 3వేల నగదు, సెల్ ఫోన్ దోచుకుని అక్కడి నుండి పరారు కావడం జరిగిందన్నారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో నిందితుడిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ కొండూరు మండలం ఏ కొండూరు తండాకు చెందిన బానావత్ మురళి నాయక్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు బిళ్ళలు, చెవి దిద్దులు, వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈఘటనలో పాల్గొన్న మరో నిందితుడు కొప్పుల వెంకటేశ్వర్లు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. అరెస్టు చేసిన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు.

# కోతులను వెళ్లగొడుతు రేకులపైనుంచి పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కోతులను వెళ్లగొడుతు రేకులషెడ్డుపైనుంచి జారి పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిదిలోని లాలాపురంలో శనివారం చోటుచేసుకుంది. కొణిజర్ల ఎస్సై సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిదిలోని లాలాపురం గ్రామానికి చెందిన నామా శ్రీనివాసరావు (50) లు ఓ మూతపడిన సిమెంట్ బ్రిక్స్ పక్కన 8 ఎకరాల వ్యవసాయభూమిని కౌలుకు తీసుకొని వరిపంట సాగుచేశాడు. వరిపంటను పాడుచేస్తున్న కోతులను వెళ్లగొడుతున్న క్రమంలో అవి సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ రేకులపైకి వెళ్లగా అక్కడనుంచికూడా వాటిని వెళ్లగొట్టే క్రమంలో రేకులపైకి ఎక్కి నడుస్తుండగా ఫైబర్‌రేకుపై కాలుపడి అట్టి ఫైబర్‌రేకు విరిగిపోయి సుమారు 15 మీటర్ల ఎత్తు నుంచి ఫ్యాక్టరీలోఉన్న మిషన్‌పై పడి దానిపైనుంచి కిందపడగా అతనికి కుడిచెవిపైభాగాన బలమైన గాయాం కావడంతో ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు నామా సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా మాదినేని ప్రసాద్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు టిఆర్ఎస్ నాయకుడు మాదినేని దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అప్పం సురేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, 8వ వార్డు కౌన్సిలర్ చిలకా కోటయ్య, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆకేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాదినేని దుర్గాప్రసాద్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు సాగుతున్నారని, భగవంతుడు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, ఏనుగు హనుమంతరావు, తిరుపతి శ్రీను, కారుకొండ బోస్, ముత్తమాల విజయరాజ్, మదుపల్లి కృష్ణ, ఫణితి శాంతయ్య, నల్లగొండ నాని, బత్తుల లింగారావు, విలాసాగరం నరేష్, అన్నం రమేష్, మాదినేని లక్ష్మణ్, షేక్ సైదా, పరిణితి శ్రావణ్‌కుమార్, జయరాజ్, దేవళ్ల శ్రీను, రామల్ల గురవయ్య, మదం వెంకటేష్, దారగాని చంద్రం,గణేసుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి పూలే : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాచలం :** సామాజిక సమానత్వానికి మార్గదర్శి జ్యోతి రావు పూలే అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఐడిఓసిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, విద్యావ్యాప్తి, మహిళా విద్య కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాపినేని గోపాలరావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### -యువ కమ్యూనిస్టును కోల్పోవడం బాధాకరం -జమ్ముల జితేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కారేపల్లి:** మాదారం గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు పాపినేని గోపాలరావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని, ఒక యువ కమ్యూనిస్టును కోల్పోవడం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గోపాలరావు శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన జమ్ముల జితేందర్‌రెడ్డి పార్టీ అరుణ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరపున పూర్తి స్థాయిలో అండగా ఉంటామని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గోపాలరావు నిబద్ధతగల కార్యకర్తగా, క్రమ శిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా ఆయన కొనియాడారు. అతి చిన్న వయసులోనే మరణించడం పార్టీకి తీవ్ర లోటని పేర్కొన్నారు. మూడవ తరం కమ్యూనిస్టు నాయకుడిగా గోపాలరావు ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. గోపాలరావు తాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పాపినేని వెంకయ్య కాగా, ఆయన తండ్రి సోదరుడు పాపినేని సత్యనారాయణ ప్రస్తుతం పార్టీ మండల కార్యదర్శిగా కొనసాగుతున్నారని తెలిపారు. మూడు తరాలుగా ఎర్రజెండాను వదలకుండా పార్టీకి సేవలు అందించడం యావత్ పార్టీ శ్రేణులకు ఆదర్శమని అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన పార్టీ శతవసంతాల ముగింపు సభకు పార్టీ శ్రేణులను సమీకరించడంలో గోపాలరావు చేసిన కృషి మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ వైరా నియోజకవర్గ బాధ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, కారేపల్లి మండల నిర్మాణ బాధ్యులు రావి శివరామకృష్ణ, మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య, మాదారం గ్రామ శాఖ నాయకులు బట్టు సంగయ్య, పోతన, బోయిన సహదేవ్, రవి లక్ష్మీ నారాయణ, అమీర్ జానీ, రాయల రామారావు, గోవింద్, అజ్మీర్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ప్రారంభం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. శనివారం ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బానోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మేళాను మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్లను ప్రజలకు అందిస్తున్న రైతు లక్ష్మణ్ నాయక్‌ను అభినందించారు. ఈ మామిడి పండ్ల మేళాను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా ఖమ్మం నగర ప్రజలకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ మామిడి పండ్ల మేళాను ఆదరిస్తున్న నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాలెపు విజయ, ఉద్యాన శాఖాధికారి అనితశ్రీ, లక్ష్మి పాల్గొన్నారు.

## బహుజన బిడ్డల చదువులపై సర్కార్ సర్జికల్ స్ట్రైక్



**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం బహుజన బిడ్డల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇది ఆ బిడ్డల పై ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్ చేసిన దానితో సమానం అని బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల చదువుల పట్ల తీవ్ర ప్రభావం చూపుతుందని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామంటూ చెబుతూనే మరో ప్రక్క పేద దళిత, గిరిజన బిడ్డలకు దక్కుతున్న కార్పొరేట్ విద్యా అవకాశాలను దూరం చేయడం సరైంది కాదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నేడు పేద బిడ్డలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నాయని, ఇప్పుడు ఆ పథకాన్ని రద్దు చేయడం అంటే బహుజన బిడ్డలకు అన్యాయం చేయడమే అన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, లేదంటే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## వాట్సాప్ ద్వారా ఇంటర్ ఫలితాలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నేడు విడుల కానున్న ఇంటర్ ఫలితాలు నేరుగా వాట్సాప్ ద్వారానే తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఐటి సేవలను విస్తృత పరిచే విధానంలో భాగంగా ప్రభుత్వం ఈ అవకాశాన్ని అందుబాటులోనికి తెచ్చింది. 8096958096 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అనే సందేశాన్ని పంపిస్తే వివిధ ప్రభుత్వ సేవలతో పాటు ఇంటర్ ఫలితాలు కూడా సులభంగా పొందవచ్చు. వచ్చిన సందేశాన్ని క్లిక్ చేసి ఇంటర్ రిజల్ట్ అని టైపు చేసి రోల్ నెంబరర్, సంవత్సరాన్ని చేసి సందేశాన్ని మళ్ళీ పంపిస్తే ఫలితాలు క్షణాల్లో వాట్సాప్ కు వస్తాయి.

## కీచక అధికారిపై చర్యలుండేనా..?

ప్రతి ఒక్కరి నోటా అదే చర్చ





- వేధింపులు ఆరోపణలతో కలకలం
- తీవ్ర చర్చనీయాంశమైన ప్రజాపక్షం కథనం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** పాలేరునియోజకవర్గంలోని ఓ విభాగంలో పని చేస్తున్న ఓ అధికారి మహిళా ఉద్యోగినులపై వ్యవహరిస్తున్న వేధింపులుపై ప్రచురితమైన ప్రజాపక్షం కథనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆ కీచక అధికారి ఎవరు అనే విషయంపై పలువురు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అయితే జరిగిన ఆరాలో సదరు అధికారి ఎవరో ఇప్పటికే గుర్తించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రజాపక్షం అక్షర రూపం అందించి ప్రచురించిన కథనం అక్షర సత్యమే అంటూ పలువురు ప్రతినిధితో మాట్లాడం విశేషం. కథనంపై నిఘా వర్గాలు సైతం ఎవరా? అధికారి అనే విషయంపై ఆరా తీసినట్లు తెలిసింది. సదరు అధికారి పని చేస్తున్న కార్యాలయం వద్ద రహస్యంగా వివరాలు సేకరించినట్లు సమాచారం. లైంగిక వేధింపులు ఆరోపణలు ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం నిజామా? కాదా? అనే అంశంపై కూడా రహస్యంగా కొందరి వద్ద నుంచి వివరాలు సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం.


మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు
- ఓ అధికారిపై సోషల్ మీడియాలో పోస్ట్ హల్చల్
- విచారణకు మహిళా సంఘాల డిమాండ్
- తీవ్రచర్చనీయాంశంగా మారిన ఉదంతం

### ప్రతి ఒక్కరి నోట అదే చర్చ....

సదరు అధికారి వ్యవహార తీరుపై తోటి అధికారులు, సిబ్బంది నోట తీవ్ర చర్చ జరిగినట్లు తెలిసింది. వాస్తవానికి ఆ అధికారి అటువంటి వ్యవహారాలకు పాల్పడే స్వభావం కలిగిన వ్యక్తిగా కొందరు పేర్కొంటున్నారు. దూరేది... గుడిసెలు చెప్పేది శ్రీరంగనీతులు అన్నట్లుగా ఆయన వ్యవహారశైలిపై వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం. ప్రజాపక్షంలో ప్రచురితమైన కథనం ప్రకారం, సదరు అధికారి తన విధులు నిర్వహణలో కూడా పారదర్శకతకు తిలోదకాలిస్తున్నాడనే అంశాన్ని లేవనెత్తినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన పనితీరుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సదరు అధికారిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితులకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### వ్యవస్థకే మచ్చగా...

సదరు అధికారి వ్యవహరించిన తీరుతో మొత్తం వ్యవస్థకే మచ్చగా పరిణమిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన వైఖరి, దుర్బుద్ధి ఆలోచనలపై తోటి ఉద్యోగులు మండిపడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం ఎప్పుడో బైటికి రావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమైనా వెలుగులోకి రావడం పట్ల హర్షాతిరేఖలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు నుంచి తక్షణ చర్యలు కూడా ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే సదరు అధికారి ఆగడాలు తట్టుకోలేకపోతున్నామని, వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆగడాలు మరింత శృతిమించే అవకాశం ఉందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### ఉద్యోగుల్లో ఆగ్రహం...

సదరు అధికారి వ్యవహారతీరుపై ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా మహిళా ఉద్యోగినులు భయాందోళనలకు గురవుతున్నారని, స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు లేకుండా పోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింత పెద్ద సమస్యలకు దారి తీయవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## నాణ్యమైన వైద్య సేవలు అందించటం గర్వకారణం

### - రాష్ట్ర స్థాయి అవార్డులు రావటం అభినందనీయం

**ప్రజాపక్షం/పాల్వంచ :** గిరిజన ప్రాంతాలలో నాణ్యమైన వైద్య సేవలను అందించటం గర్వకారణమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంశా పత్రాల ప్రధానోత్సవం మండల పరిధి పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలోని ఓఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించటం సవాలుతో కూడుకొన్నదని అన్నారు.అయినా వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలోగుర్తింపు పొందటం అభినందనీయమన్నారు. మారుమూల ఏజెన్సీప్రాంతాలు ఎక్కువగా ఉన్న భద్రాద్రి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితులను మెరుగు పరచటంలో వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. గతంలో మారుమూల ప్రాంతాలకు సరైన రహదారి కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవటం వలన వైద్య సేవలను సమర్థవంతంగా అందించటంలో అనేక సమస్యలు ఎదురైనట్లు తెలిపారు.ప్రస్తుతం ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావటంతో చర్ల, గుండాల వంటి సుదూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించటానికి అవకాశం వచ్చిందని అన్నారు.టెలిమెడిసిన్,



కనెక్టివిటి, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సరైన వైద్య సేవలను అందించటం సాధ్యమవుతుదని స్పష్టం చేశారు.ఈ విజయానికి ఆశ ఆకార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారుల వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమన్నారు.వైద్య శాఖలోని ప్రతీ ఒక్కరు అంకిత భావంతో, నిభద్దతతో తమ బాధ్యతలను నిర్వహించడం వలనే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు, అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు. ఇది జిల్లాకే గర్వకారణమన్నారు. అవార్డులు మీపై మరింత బాధ్యతలను పెంచాయని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పేదలకు ఉత్తమమైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ రవిబాబు, తహశీల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపరిండెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మార్కోడు గ్రామంలో విద్యుత్ షాక్ కారణంగా పాడి గేదె మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముప్పిడి వెంకటేశ్వర్లు పాడి గేదె మేతకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గ్రామంలోని స్టే వైర్‌కు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. మృతి చెందిన గేద విలువ సుమారు రూ 75వేల నుండి రూ 80వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనతో రైతుకు ఆర్థిక నష్టం వాటిల్లడంతో, తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.



## మహిళకు తప్పని వంట తిప్పలు..

### -గ్యాస్ లేక వంట గాక గోస పడుతున్న మహిళలు -బ్లాక్ మార్కెట్లో డొమెస్టిక్ సిలిండర్ రూ.2,500ల పైనే -పాతకాలం పద్ధతులతో ఉడుకుతున్న వంటలు -గ్యాస్ సరఫరాపై దృష్టి సారించని సివిల్ సప్లయి అధికారులు







**ప్రజాపక్షం/జూలూరుపాడు:** 30 ఏళ్ల క్రితం వరకు దాదాపుగా అన్ని ఊళ్లో కట్టెల పొయ్యి, ఊక పొయ్యి, కిరోసిన్ స్టౌ, బొగ్గుల కుంపటి మాత్రమే ఉండేవి. కాలక్రమేణా సమాజంలో అనేక మార్పులు చోటు చేసు కుని గ్యాస్ స్టౌలు వచ్చాయి. దీంతో ఎన్నో కష్టాల నుంచి విముక్తి వచ్చిందని, ముఖ్యంగా వంట చేసే మహిళలు ఎన్నో రోగాల నుంచి బయటపడ్డారు. వంట త్వరగా పూర్తవుతోంది. కానీ ఇప్పుడు యుద్ధ ప్రభావంతో మళ్లీ అవన్నీ గుర్తుకు చేసుకుంటున్నాం. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధ ప్రభావంతో దేశ వ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ఎల్పీజీ ఉత్పత్తి కోసం భారత దేశం కువైట్, ఖతార్, సౌదీ అరేబియా వంటి దేశాల నుండి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్, శుద్ధి చేసిన ముడి చమురు ఉత్పత్తుల దిగుమతులపై ఆధారపడి ఉంది. యుద్ధ సంఘర్షణల కారణంగా ప్రస్తుతం దిగుమతులపై ఆంక్షలుఉండటంతో, వంట గ్యాస్ లభ్యత తీవ్రంగా తగ్గిపో యింది. గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం కలగదని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ల సర ఫరా దాదాపు తగ్గిపోయింది. హోటళ్ల వ్యాపారులు వారంలో రెండు రోజులు మూసి వేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే హోటళ్లు మూసివేయక తప్పదని పలువురు హోటల్ నిర్వాహకులు వెల్లడించారు.

### గ్యాస్ కోసం తప్పని తిప్పలు...!

జూలూరుపాడు పరిసర ప్రాంతాలలోని పలు రెస్టారెంట్లు, బేకరీలు, టీస్టాళ్లు వాణిజ్య, ఎల్పీజీ సిలిండర్లను సేకరించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇజ్రాయిల్ అమెరికా, ఇరాన్ యుద్ధంతో గ్యాస్ సరఫ రాకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వంట గ్యాస్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పౌరసరఫరాల అధికారులు నిర్వహించిన దాడుల్లో గ్యాస్ అక్రమ నిల్వలు పెద్దఎత్తున బయటపడ్డాయి. దీనిని ఆసరాగా చేసుకొని వినియోగదారులకు అందజేయాల్సిన గ్యాస్ ను పెద్దఎత్తున పక్కదారి పట్టిస్తున్నారు.

### అధిక ధరకు అమ్మకాలు...!!

ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎక్కువ ధరలకు గ్యాస్ బ్లాక్లో అమ్ముతూ ఏజెన్సీ నిర్వా హకులు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో సివిల్ సప్లై అధికారులు గ్యాస్ కృత్రిమ కొరతను నివారించేందుకు గ్రామాల్లో నిఘా పెట్టకపోవడంతో, గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ నిర్వాహకులు బ్లాక్లో ఒక్కో సిలిండర్ రూ. 2000 నుండి రూ. 2500వరకు అధిక ధరలకు విక్రస్తున్నారు. గ్యాస్ కృత్రిమ కొరతతో బ్లాక్ మార్కెట్లో గ్యాస్ ధర అమాంతం పెరిగాయి. డొమెస్టిక్ సిలిండర్ బ్లాక్ మార్కెట్లో రూ.2000 నుండి రూ.2500 వరకు అమ్ముతుండగా, కమర్షియల్ సిలిండర్ ను రూ.3 వేల నుండి రూ.4వేల వరకు డిమాండ్ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే అదునుగా భావించి కొంత మంది గృహవినియోగదా రులు కూడా వారి వద్ద నిల్వ ఉన్న గ్యాస్ ను అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసు కుంటు న్నారనీ విశ్వసనీయ సమాచారం. గ్రామీణ ప్రాంతాలలోని గ్యాస్ నిర్వాహకులు తమ వద్ద ఉన్న గ్యాస్ ను గుట్టుచప్పుడు కాకుండా అడ్డదారుల్లో హోటళ్లకు తరలించి పలు హోటల్ యజమానులకు అధిక ధరలకు అమ్ముతు న్నారని సమాచారం.

## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు

### -రేషన్ కార్డులు, ఇళ్ల మంజూరు, కళ్యాణ లక్ష్మీతో ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి -రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో స్పష్టమైన మార్పులు -పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తూ పేద ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొస్తున్నామని పినపాక నియోజకవర్గ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు సామాన్య కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కెఆర్‌కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, సర్పంచ్ మందా నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పశువైద్యాధికారి ఠాగూర్, ఎంఈవో సింహరాజు, హౌసింగ్ అధికారి ఉదయ్ కిరణ్, సీడీపీవో రేవతి, సర్పంచులు బాదం వెంకటేశ్వరరెడ్డి, పద్మ, గుండి బాబురావు, శర్పా నాగమణి, మంగమ్మ, కిషోర్, సరోజ, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్‌కుమార్, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇంగువ రమేష్, భజన ప్రసాద్ కుమార్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, చల్లా వెంకటనారాయణ, నిమ్మల హరీష్ యాదవ్, పోతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దునుకు రాము, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్‌రెడ్డి, తిరుపతి చంటి, బెల్లంకొండ రామారావు, తాళ్లూరి జగదీష్‌రావు, రహీం ఖాన్, దుగ్గెంపూడి సుశాంత్‌రెడ్డి, చెంచలపు శ్రీనివాస్‌రావు, చిప్పారాజు, చిర్ర నాని, ఆర్పీ, రాజు, దాసరి సాంబ, బోనం నాగిరెడ్డి, సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్..

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం మాచినేని పేట తండా పంచాయతీలో ప్రధాన రహదారి వెంట వెళ్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి త్రాగునీరు వృథాగా పోతుంది. అయినా సంబంధిత యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తుంది. అసలే వేసవి తాపం, పైగా నీటి ఎద్దడి కారణంగా చాలా గ్రామాల్లో నీటి సమస్యతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ పైప్లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, రిపేర్లు చేయాలని, నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలు లేకుండా చూడాలని కూడా ఆదేశించారు. అయితే, మాచినేనిపేట తండాలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతులు చేసి, త్రాగునీరు వృథా కాకుండా కట్టడి చేయాలని, ప్రజలకు నిరంతరం త్రాగునీరు అందేలా చొరవ చూపాలని మండల ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.



## సింగరాయపాలెంలో ముందస్తు బడిబాట



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని సింగరాయపాలెం లో ప్రభుత్వ ఆదేశాను సారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రణాళికాయుతంగా నిర్వహిస్తున్నారు. గత 10 రోజులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అమ్మ ఆదర్శకమిటి సంయుక్తంగా ఒక ప్రణాళికను తయారుచేసి 202627 సంవత్సరానికి గాను ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల్లోని విద్యార్థులను ఉన్నతపాఠశాలకు అనుబంధంగా ఉన్న గ్రామాలైన సింగరాయపాలెం, అల్లీపురం, మంగాపురం, లక్ష్మీ పురం, మెకాలకుంట, తీగలబంజర, జమ్మికొయ్యతండా, సాలెబంజర, క్రాంతినగర్, జంపాలనగర్, సిద్దిక్‌నగర్, లాలాపురం, పల్లిపాడు గ్రామాల్లో కరపత్రాలు, బ్యానర్‌లతో ప్రదానోపాధ్యాయుడు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల తల్లితండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిన అవసరాన్ని పాఠశాల వనరులను వారికి వివరిస్తున్నారు. పదిరోజులపాటు జరిగిన బడిబాట కార్యక్రమం మంచి ఫలితాన్ని అందించిందని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నారాయణ తెలిపారు.

## గడపగడపకు సిపిఐ



**ప్రజాపక్షం/మణుగూరు:** సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మణుగూరు పట్టణంలో శనివారం నాడు గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ..... పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల అయిన సందర్భంగా గడప గడపకు సిపిఐ కార్యక్రమం చేపట్టిందని, పేద ప్రజల కోసం కార్మికులు కర్షకులు రైతాంగం అన్ని వర్గాల ప్రజల కోసం నిత్యం పోరాటం కొనసాగించే సిపిఐ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని దాని కోసం కమ్యూనిస్టు పార్టీకి మీరు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, మణుగూరు మండలం కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, మండల గౌరవ అధ్యక్షుడు తోట రమేష్, బోసెట్టి సంపత్, ఆధార్ రాములు, రంగు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## దశ దినకర్మలో పాల్గొన్న సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపన కుంట సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి చల్ల కాంతారావు మాతృమూర్తి చల్ల వెంకటమ్మ దినకర్మ శనివారం బాపన కుంటలోని వారి స్వగృహంలో జరిగాయి. ఈ దినకర్మల కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య, పోతుల వెంకటరెడ్డి, రంగు ఆంజనేయులు దాసరి రాము, రాములు తదితరులు హాజరై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.

## యూటిఎఫ్ ఆధ్వర్యంలో పూలే జయంతి



**ప్రజాపక్షం/భద్రాచలం :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం టిఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సీనియర్ విజయబాబు, కొమరం శ్రీనివాస్‌లు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో సాంస్కృతిక పునర్జీవానికి పతాక పూలే అన్నారు. కుల నిర్మూల, స్త్రీ విద్య, మూఢాచారాల నిర్మూల, మత భావాజాలానికి వ్యతిరేకంగా ఆయన పోరాడాలని చెప్పారు నేటి తరం ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా మరో కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతిని స్థానిక హమాలీ అడ్డలో నిర్వహించారు. ఈసందర్భంగా హమాలీ మేస్త్రీ ఆరెల్లి శ్రీరాములు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జయంతి సభలో సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్య ప్రాధాన్యతను చాటి చెప్పిన మహనీయుడు పూలే అని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే విద్య అవసరమని, మహిళలకు కూడా విద్య అందించచాలని పూలే చేసిన కృషిని గుర్తు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 6నుండి 14 వరకు సామాజిక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్క సీతారాములు, సైదులు, బాబు, తురక సంపత్ కుమార్, తిరుపయ్య, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నవభారత దీప్తి మహాత్మా జ్యోతిబాపూలే

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



ప్రజాపక్షం/సత్తుపల్లి: మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురుస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తు పల్లి మెయిన్ రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద 200 వ జయంతి ఉత్సవాల్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే కి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాల ధారణ చేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్య క్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ నైతిక ధైర్యం, నిరంతర సత్య అన్వేషణ సామాజిక శ్రేయస్ పట్ల అచంచలమైన అంకితభావం కల బోసిన ఉదాత జీవితం మహాత్మ జ్యోతి బాపూలేదన్నారు. నివా ళులు అర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ రెహానాకమల్ పాషా, మార్కెట్ కమిటీ చెర్మన్ దోమఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు చల్లరి వెంకటేశ్వర్లరావు ,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు అమర్ల పూడి శరత్, సింగరేణి మేనేజర్ బుడుగు రామకృష్ణ, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి,అకీమ్, వీరివాద అపర్ణ నాగభూషణం, శరత్, తోట సుజల రాణి, నసీమాషరీఫ్, ఉప్పు నాగమణి హనుమంతరావు, జొన్నలగడ్డ శ్రీను, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు కోట సత్యనారాయణ, జనసేన నాయకులు అప్పారావు, రజక సంఘం పట్టణఅధ్యక్షులు వీరివాద నాగభూ షణం,ఆర్టీసీ యూనియన్ నాయకులు దొరబాబు, గెద్దం శ్రీను, మాల మహానాడు నాయకులు మల్లికార్జున్, బీసీ డాక్టర్స్ యూనియన్ నాయ కులు డాక్టర్ పెద్దిరాజు, జాగృతి నాయకులు సాగర్, కార్ ట్రావెల్స్ నాయకులు కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్ రావు,బీసీ ఎలక్ట్రా నిక్ మీడియా నాయకులు గంగాధర్ సతీష్, బీసీ ప్రింట్ మీడియా నాయకులు నిమ్మగడ్డ శ్రీకాంత్, లక్ష్మణరావు, సొంఠ, బీసీ సంఘం నాయకులు దుస్సా వెంకటేశ్వర్లుసోషల్ మీడియా జిల్లా ఇంచార్జి మరీదు ప్రసాద్,యువజనసంఘంనియోజకవర్గంఅధ్యక్షులు కోమటి తిరుమలరావు, మహిళా సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షరాలు మోని కతో తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో పూలే జయంతి





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వర రావు, ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకా యల వీరభద్రం తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ దగ్గర గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి అణగా రిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని సామా జిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్య మైన వ్యక్తి అన్నారు. పూలే తన సహచరిణి సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, అనుబంధ సంఘాల అధ్య క్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్‌గౌడ్, బొడ్డు బొంధయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల గంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వెంకటే శ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ నర్సింహా రావు, కిలారి అనిల్‌కుమార్, పలువురు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి కార్యాలయంలో :**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. సామాజిక విప్లవకా రుడు జ్యోతిరావు పూలే అని తన భార్య సావి త్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, మీగడ రామారావు, పెనుగొండ ఉపేందర్, చింత నిప్పు నాగేశ్వరరావు, కన్నెటి వృథ్వీ, కోటేశ్వర రావు, మల్లెంపాటి రాము, కొండబాల అశోక్, దామాల శివ, కావూరి సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

## వేపలగడ్డ ప్రీమియర్ లీగ్ 3 ఘన ముగింపు



ప్రజాపక్షం/బూర్గంపాడు: కొమరం భీమ్ యువసేన ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల వేపలగడ్డలో వారం రోజుల పాటు నిర్వహిం చిన వేపలగడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 టోర్నీ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా గెలు పొందిన జట్లకు ఆదివాసీ ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా అంజనాపురం చెందిన ఆంజనేయ లెవెన్ జట్టుకు స్థానిక సర్పంచ్ బొల్లి నిరోషా రూ 21వేల నగదు అందజేశారు. రెండో బహుమతిగా వేపలగ డ్డకు చెందిన రోకో లెవెన్ జట్టుకు పాయం వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం పుష్పావతి, అఖిల్ రూ 11వేల ప్రదానం చేశారు. మూడో బహు మతిగా మోరంపల్లిబంజర్‌కు చెందిన మహీ లెవెన్ జట్టుకు మెండి కిషోర్ రూ 6వేలు అంద జేశారు. అలాగే మూడు జట్లకు బట్టా మల్లయ్య చారిటబుల్ సొసైటీ సహకారంతో విజయ ట్రోఫీలను బూర్గంపాడు మండల మాజీ జెడ్‌పిటిసి, ఆదివాసీ నాయకులు బట్టా విజయ్ గాంధీ అందజేశారు. ఈకార్యక్ర మంలో ఆదివాసీ సంఘాల పెద్దలు, ప్రజాప్రతి నిధులు, సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆదివాసీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతి



ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ : ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్ల పల్లి రమేష్ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమాజంలో వేళ్ల నుమకున్న కుల వివక్షతను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదిరించిన ధీశాలి పూలే అన్నారు. విద్య కొందరి సొత్తు కాదని అందరి సొత్తు అని చాటి చెప్పిన పూలే గొప్ప మార్గదర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి కొప్పుల రవికుమార్, పలువురు న్యాయవా దులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మున్సిపల్ కమిషనర్ మున్వర్అలీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జ్యోతిరా వుపూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఏఈ బాబు, సిబ్బంది సతీష్, హస్సేన్, మోహన్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీప రిధిలోని 6వ వార్డులో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీ రింగ్ కళాశాలలో గ్రాడ్యుయే షన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సివిల్స్ విభాగాధిపతి ఐ. నరసింహారావు, సిఎస్ఎం అండ్ ఏఐడీ విభాగాధిపతి డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి డి. రమేష్, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి ఎన్ అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి. విజయలక్ష్మి , బిసిఏ విభాగాధిపతి జి. హరికృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గల్లంతైన మృతదేహం లభ్యం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : సాగర్‌కాల్వలో గల్లంతైన పదవతరగతి విద్యార్థి పుట్టబంతి రామకృష్ణ(16) మృతదేహం శనివారం లభ్యమైంది. గొల్లగూడెం వైపు కొట్టుకొస్తున్న మృతదేహాన్ని అక్కడ ఉన్న వారు గమనించి బైటిక తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ ముష్కు రాజు తెలిపారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



ప్రజాపక్షం/నేలకొండపల్లి: మండలంలోని బైర వునిపల్లి గ్రామ గ్రంథాలయ ఆవరణలో శని వారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి గ్రామ సర్పంచ్ గుండవనేని లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథా లయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడారు.. నిచ్చెన మెట్ల కుల వ్యవ స్థను వ్యతిరేకిస్తూ, సమాజ మార్పు కోసం నిరంతరం ఉద్యమించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వెనుకబడిన జాతులకు విద్యాబుద్ధులు అందించేందుకు పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు, మహిళా విద్య కోసం ఆయన చేసిన కృషి అమోఘమని పేర్కొ న్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి, అన్ని కులాల ప్రజల హక్కుల కోసం పోరా డిన మహనీయుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండు సైదులు, పెద్దపాక రామదాసు, పోలంపల్లి శ్రీను, బచ్చలకూర ముత్తయ్య, వార్డు సభ్యుడు పెదపాక నాగేశ్వరరావు, పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక నారాయణ, సుజేశ్వరరావు, కళాకారుడు పెదపాక విజయ్, నూక లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: మహాత్మ జ్యోతిబా పూలే 200వ జన్మదినోత్సవం సంద ర్భంగా అన్నపురెడ్డిపల్లి మండ లంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ కళాశా లలో ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆనంద్ కుమార్ పూలే జీవిత విశే షాలు, విద్యా రంగానికి చేసిన సేవలను వివరించగా, ప్రిన్సిపాల్ షేక్ బురాన్ సామాజిక సమా నత్వం కోసం పూలే, సావిత్రి బాయి పూలే చేసిన కృషిని వివరించారు. ఈకార్యక్రమంలో ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామ ప్రధాన సెంటర్‌లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు తొలి అడుగు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రతలో బాటసారుల కోసం ఇలాంటి సేవా కార్యక్ర మాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తొలి అడుగు సంస్థ విద్యార్థులు, వృద్ధుల కోసం చేపడుతున్న సేవలను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో సున్నం నాగభూషణం, వేముల రమణారావు, తొలి అడుగు ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ లాలయ్య, మహబూబ్ పాషా, దారా వసంత్, తొలి అడుగు సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పూలే




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అణిచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని కృషి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా దళిత హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుడు పూలే అన్నారు. 1848లో బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప దార్శనీకుడు జ్యోతిరావు పూలే అన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ముందడుగు వేయాలని అదే ఆ మహానీయునికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమాళ్ల సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బెల్లం రాధా కృష్ణమూర్తి, కనపర్తి నాగప్రసాద్, ఎండి హుస్సేన్, చాపలమడుగు సుధాకర్, జిల్లానాకులు వీరభద్రరావు, అబ్రహం, శ్రీనివాస్, ప్రసాద్, నాగేశ్వరరావు, దుగ్గినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ పైలెట్ కాలనీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/మణుగూరు:** ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పైలెట్ కాలనీ పాఠశాలలో వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ ఖాదర్, చైర్మన్ యూసఫ్, డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అంకితభావం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విజయ చిత్ర, పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థులను అందించారు.



# ప్రజల పక్షాన నిలిచే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ

**- నిభద్దతతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలి**
**- కూనంనేని చేస్తున్న అభివృద్ధి పార్టీ విస్తరణకు దోహద పడుతుంది.**
**- జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా ఆధ్వర్యంలో 80 కుటుంబాలు చేరిక**



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజల పక్షాన నిలిచే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, సిపిఐ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్ పాషా అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి 6వ, డివిజన్ ఇందిరా కాలనీలో వి. రామక్రిష్ణ (టెంట్ హౌజ్ ) సయ్యద్ యాకూబ్ (అమీర్) నేతృత్వంలో 80 కుటుంబాలకు చెందిన వారు సిపిఐ, ప్రజా సంఘాలలో శనివారం చేరారు. వారికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాలు ఉద్యాల ఫలితంగానే సిపిఐ జనాదరణ పొందుతుందని అన్నారు. ప్రజల పక్షాన నిభద్దతతో పోరాడే సిపిఐని మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరుతున్న వారు పార్టీ, ప్రజా సంఘాలలో బాధ్యతలను తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యకర్తలలకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రజా క్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. సిపిఐసేవలను, ప్రజా పోరాటాలను గుర్తించిన వందలాది మంది నమ్మకంతో సిపిఐలో చేరుతున్నారని చెప్పారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆశయాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక ఎజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడేది లేదన్నారు. స్థానిక శాశన సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారని చెప్పారు. మరింత అభివృద్ధి చేయటానికి ప్రత్యేక నిధుల కోసం ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన పాల్వంచను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు చారిత్రాత్మక కార్పోరేషన్ ఎన్నికలను నిర్వహించిన ఘనత కూనంనేని సాంబశివరావుదేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వర్ రావు, జిల్లా సమితి సభ్యులు ఎండి. నజీర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకరావు, నాయకులు వైఎస. గిరి, అంబడిపూడి నరేంద్ర, బోడ రాజు, నాగేశ్వరరావు, రవి, యాకేష్, ఛఫి, చాంద్, బి. బాబూరావు, యాఖూబ్, ముంతాజ్, నరేష్, మదార్, రామాచారి, క్రిష్ణ, వెంకన్న, రాములు, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్‌లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం నాలుగవ రోజుకు చేరింది. సమ్మె శిభిరాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి సంధర్శించారు. తన పూర్తి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలనే రాష్ట్రం దివాళా తీసిందని, 100 సంవత్సరాల ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికుల పట్ల ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని అన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్మికులను అరెస్ట్ చేయొద్దని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, పాల్వంచ 35వ, డివిజన్ కార్పోరేటర్ దంతెబోయిన నరేష్,బాలు నాయక్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మంజూర్, బుడగం నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ నాయకుల ఆశయ సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విప్లవ నాయకులు కామ్రేడ్ పైలా వాసుదేవ రావు 16వ వర్ధంతి, అరుణోదయ వ్యవస్థాపకులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు(తాత)11వ వర్ధంతి కార్యక్రమాలు ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, వారి సేవలను గైరవంగా స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి, కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన పైలా వాసుదేవరావు పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అలాగే అరుణోదయ వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు(తాత)ప్రజా సాంస్కృతిక రంగంలో అపూర్వ సేవలు అందించాలరని తెలిపారు. సామాజిక సమానత్వం, ప్రజా హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంవత్సరాల త్రాగునీటి సమస్యకు చెక్ పెట్టిన కౌన్సిలర్

**- అంగన్‌వాడీ కేంద్రానికి త్రాగునీటి సరఫరా**
**- ప్రారంభించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ**



**ప్రజాపక్షం/వైరా:** ఎన్నో సంవత్సరాల నుండి ఆ వార్డులో అంగ్‌వాడీ కేంద్రం అస్తవ్యస్తంగా ఉండేది, పట్టించుకున్న నాధుడే లేడు. ఇటీవల వైరా మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత 20వ వార్డు కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు వార్డులోని విద్యారంగంపై ప్రేత్యక శ్రద్ధ పెట్టారు. సంవత్సరాల తరబడి ఉన్న త్రాగునీటి సమస్యకు చెక్ పెట్టారు. 20వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి మిషన్ భగీరథ ద్వారా వాటర్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించి విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బంది కష్టాలను తొలగించారు. శనివారం త్రాగునీటి కనెక్షన్ ద్వారా నీటిని లయన్ ఫాస్ట్ గవర్నర్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్ వరలక్ష్మి శ్యామ్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ 20వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి త్రాగునీటి సమస్యను తీర్చేందుకు నిరంతరం శ్రమించిన కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి శ్యామ్‌బాబుకు, సహకారం అందించిన మున్సిపల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధికి నోచుకోకుండా అస్తవ్యస్తంగా ఉండేదని కౌన్సిలర్ వరలక్ష్మి ఈ కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టడం పిల్లలను విద్యావంతులు తీర్చే విధంగా విద్యారంగానికి పెద్ద పీఠ వేయాలని, ఒక ధృఢ సంకల్పంతో ప్రత్యేక దృష్టి పెట్టడం శుభపరిణామమని ఆయన అన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రానికి కావాల్సిన అన్ని వసతుల గురించి కౌన్సిలర్ వరలక్ష్మి నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వాహకుడు వుంద్రు శ్యామ్‌బాబు, బీక్యా, నాగేశ్వరరావు, రహీం(పండు), దుర్గా, ఖాజా, మున్సిపాలిటీ సిబ్బంది, వెంకటి, కన్నయ్య పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన కందాళ



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం గురువాయిగూడెం గ్రామానికి చెందిన పందిరి దామోదర్ రెడ్డి, సునీతల కుమారుడు ప్రవీణ్‌రెడ్డి వివాహం సుదీక్షతో స్వస్తిక్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుక మోతె మండలం చెన్న కేశవపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది. ఈ వివాహ వేడుకకు పాలేరు మాజీ ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక సాంప్రదాయబద్ధంగా, ఆనందకర వాతావరణంలో నిర్వహించబడింది.

# సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులు పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సడలించిన నిబంధనలకు అనుగుణంగా పెండింగ్ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లాలోని తహాశిల్దార్లను ఆయన ఆదేశించారు. జిల్లాలోని పాల్వంచ,దమ్మపేట,కరకగూడెం తదితర మండలాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని తహాశిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# సామాజిక విప్లవ కారుడు పూలే

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** సామాజిక విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సమాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతివేడుకలు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగినసభలో పాషా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన ఆయుధం అని నమ్మిన మహనీయుడు పూలే అని చెప్పారు. మహిళా విద్యా సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సమాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేష్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని పూలే పడిన తపన ఎంతో గొప్పదన్నారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆలోచనలను గ్రామ గ్రామాన తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాసమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ప్రజాపక్షం/వైరా:** ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురివెట్టి తెలిపారు.శనివారం వైరాలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైరా సాంఘిక సంక్షేమ గురుకులంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పనులు మంచి వేగంతో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రణాలిక ప్రకారం 4జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం జూనియర్ హాస్టల్ బ్లాకుల రాస్ట్ ఫౌండేషన్ పనులు జరుగుతున్నాయని, సీనియర్ హాస్టల్ బ్లాకు ఫౌండేషన్ పనులు ప్రారంభించి, పాత భవనాలను తొలగించి, ఏప్రిల్ నెలాఖరు నాటికి బేస్మెంట్ స్థాయికి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, అకాడమిక్ బ్లాకులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి నివాస గృహాలు కూడా నిర్మించబడుతున్నాయని అన్నారు. ఈ స్కూళ్లకు సంబంధించిన భూ సంబంధిత సమస్యలన్ని పరిష్కరించామని, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడిసి బుగ్గయ్య, వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం, తహశీల్దార్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు,ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు పూలే

**(మొదటిపేజీ తరువాయి)**



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నేడు ఆయన్ను స్మరించుకోవడం గొప్ప గౌరవమన్నారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. ఆ కాలంలో కుల, మత బేధాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారన్నారు. మొదటగా తన భార్య సావిత్రి బాయి పూలేకు విద్యాబోధన చేసి ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకు వచ్చారని తెలిపారు. వెనకబడిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేకుండా సమాజాభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని శ్రీ మహత్మ జ్యోతిరావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు. మహిళ విద్య కోసం పూలే చేసిన కృషి అపారమన్నారు. పూలే చూపిన మార్గంలో మనం పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజక వర్గ ప్రత్యేకాధికారి రమేష్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.



జ్యోతి, డిసిహెచ్ఎస్ డా॥ రాజశేఖర్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమ సారధిగా ఏఐకెఎస్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశంలోని రైతులను, రైతు సంఘాలను ఐక్యం చేస్తూ రైతాంగ ఉద్యమ సారధిగా అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) పనిచేస్తుందని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు తెలిపారు. రైతు సంఘం ఆవిర్భవించి 90 ఏళ్లు పూర్తియిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. రైతు సంఘం పతాకాన్ని నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ 1934 ఏప్రిల్ 11న లక్నోలో కిసాన్ సభ ఆవిర్భవించిందని అనేక మంది యోధులు రైతు సంఘంలో పనిచేశారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు తర్వాత రైతు సంఘం అనేక చారిత్రిక ఉద్యమాలకు నేతృత్వం వహించిందన్నారు. ఇటీవల మోడీ తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయించిన ఘనత ఏఐకెఎస్‌కే దక్కుతుందన్నారు. ఎస్‌కె మీరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి పద్మ, మెరుగు రమణ, మధు, పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-మేయర్ పునుకొల్లు నీరజ**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నూతనంగా ఏర్పడిన ఖమ్మం నగర కమిటీ పనిచేయాలని మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని ఐదవ డివిజన్‌లో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడుతూ పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డివిజన్లలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు త్వరలో జరగనున్న కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. నగర కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ టిపిసిసి ఆదేశాను సారం ఖమ్మం నగర కమిటీని 43 మందితో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించడంతో పాటు పనిచేసే వారికి నగర కమిటీలో చోటు కల్పించినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఇతర మంత్రులు, ఎంపి సలహాలతో ఖమ్మం నగర కమిటీని ఏర్పాటు చేశామన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు నాగండ్ల దీపక్ చౌదరి తెలిపారు. ఐదవ డివిజన్ నుంచి ఖమ్మం నగర అధికార ప్రతినిధిగా నియామకమైన ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ పని చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం, నగర ప్రధాన కార్యదర్శి బడే సాహెబ్, కార్యదర్శులు కోనేటి నారాయణరావు, ఉపేందర్, నాగేశ్వరరావు, బందు వెంకటేశ్వర్లు, వీరయ్య గౌడ్, సరిత, కొత్తా శ్రీనివాసరావు, నరేష్‌కుమార్, పాల్గొన్నారు.

**ఇందిరమ్మ చీరలు పంపిణీ :**

ఖమ్మం నగరంలోని ఐదవ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రూ. 500 గ్యాస్ వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తుందన్నారు.

# ఓబిసిలకు చట్టబద్దత కల్పించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబిసిలకు చట్టబద్ధత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ తెలిపారు. సంఘం ముఖ్య నాయకుల సమావేశం శనివారం ఖమ్మంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌తో పాటు ఓబిసిలకు వాటా కల్పించాలని అప్పుడే పూలేకు నిజమైన నివాళి అవుతుందన్నారు. జనగణనలో కులం కాలం ఉన్నప్పటికీ ఓబిసి క్లాసిఫికేషన్ లేకపోవడం వల్ల బిసిల జనాభా లెక్క తేలడం లేదన్నారు. వెంటనే ఓబిసి గణన చేపట్టి దానికి అనుగుణంగా మహిళా రిజర్వేషన్‌లో ఓబిసిలకు కోట కల్పించాలని డిమాండ్ చేశారు. బిల్లు అమలు కాకపోవడం వల్ల ఖమ్మంలో రాజకీయ, సామాజిక అసమానతలు మరింత పెరిగాయన్నారు. పూలే జయంతి వేడుకలు రోడ్డు మీద నిర్వహించుకోవడం విచారకమని వెంటనే బిసి భవన్ ను పూర్తి చేయాలన్నారు. నూతన కలెక్టరేట్‌లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా పద్మశాలీ సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గౌడ్ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.